విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

విశాలాంధ్ర - పి గన్నవరం : సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగుజాగ్రత్తలు పాటించాలని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన పి గన్నవరం మండలంలోని బెల్లంపూడి గ్రామంలో జ్వర పీడితులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ముమ్మరంగా శానిటేషన్ పనులను నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్వో సిహెచ్‌వి భరత లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ బెల్లంపూడి గ్రామంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరాల బారిన పడిన వారికి ఔషధాలను, వైద్య సలహాలను ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి త్రిశూలపాణి, ఆదిమూలం వేంకటేశ్వర రావు, అడబాల శ్రీను, అనిశెట్టి శేషారావు, వానపల్లి బుజ్జి, దిరిసాల సుధాకర్, బండి రమేష్, కే మణి సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నెహ్రూకు పలువురి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక రావులమ్మ నగర్ టీడీపీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను పలువురు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా మేనేజర్ సురేష్ కుమార్, ప్రోజెక్ట్ మేనేజర్ మూర్తి ఉన్నారు. వారు నెహ్రూను శాలువాతో సత్కరించారు. అలాగే వివిధ నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఆళ్ల శివబాబు, చినబాబు, సుమన్, శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే వనమాడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షాన్ మోహన్ సగిలిను బుధవారం కలెక్టరేట్‌లో కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. కాకినాడ అర్బన్ నియోజవర్గ అభివృద్ధికి సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు ఎమ్మెల్యే వివరించారు.

దేశాభివృద్ధికి సహకారం అందించాలి

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పిలుపు

విశాలాంధ్ర - అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవంలో భాగంగా సీఐ బాలసురేష్ ఆధ్వర్యంలో ఎస్సై సతీష్ కుమార్ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ దేశ జనాభాలో 35%గా ఉన్న యువత దేశానికి వెన్నెముకలాంటి వారిని యువత విద్యపై దృష్టి సారించి ఉద్యోగ రంగంలో స్థిరపడేందుకు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా తమ దృష్టిని సారించాలని, మాదకద్రవ్యాల బారిన పడుద్దని హితవు పలికారు. గంజాయి గుట్కా పాన్ పరాగ్ కోకెన్ వంటి మాదకద్రవ్యాలను అమ్మే వారిపై ఉక్కుపాదం మోపి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కాకినాడ : థర్డ్ ఆంధ్రా గర్ల్స్ బెటాలియన్ కాకినాడ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మూడవ ఏపీఎస్పీ బెటాలియన్ ఆవరణలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి ప్రముఖ క్యాపిటల్ హాస్పిటల్ వైద్యురాలు సలాది జ్యోతిర్మయి ముఖ్య అతిగా విచ్చేసి ఎన్‌సిసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూలనపై ప్రసంగించారు. థర్డ్ ఆంధ్రా, 9 ఆంధ్రా, 18 ఆంధ్రా ఎన్‌సిసి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి 18 ఆంధ్రా అధికారి మేజర్' ఆసిఫ్, 3 ఆంధ్రా బెటాలియన్ నుండి సుభేదర్ లక్ష్మణరావు, పిఐ స్టాఫ్, జిసిఐ పాల్గొన్నారు.

బాధ్యతతో సంస్థను నడిపించాలి

ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షాబానం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్: తమ సంస్థను బాధ్యతతో ముందుకు నడిపించాలని అటువంటి వారే ఆదర్శ ఉద్యోగులనీ రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షాబానం అన్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నందు బుధవారం జరిగిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో డిఎం మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపో లో ఉద్యోగులుగా సేవలందిస్తు, పలువురు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికై అందిరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ప్రతినెల ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి,ప్రోత్సాహక నగదు బహుమతులను అందిస్తున్నట్లు చెప్పారు. మే నెలలో అత్యధిక ఆదాయం, అత్యధిక డీజిల్ అదా చేసిన సిబ్బంది సేవలను కొనియాడారు. డిపో అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించి వారి మన్ననలు పొందాలని, ఓర్పు, సహనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆదర్శ ఉద్యోగుల డ్రైవర్ విభాగంలో కె.వి.బి. రావు,బి.ఎల్.రావు,పి.శ్రీనివాస్, జె.ఏడుకొండలు, ఎం.ఎస్.మూర్తి, కండక్టర్ విభాగంలో వి.ఆర్.కుమారి, బీ.వి.వి.లక్ష్మి, బి.శ్రీహరి,ఎస్.ఎస్.వాసు సేవలను అభినందించి ప్రశంసా పత్రాలతో పాటు నగదు, బహుమతులను డిపో మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజరు ఎం.అజయ్ బాబు,మెకానికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.ఈశ్వరరావు, అవార్డు గ్రహీతలు,టాఫిక్ మరియు మెకానికల్, సెక్యూరిటీ సిబ్బంది, డిపో కండక్టర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

డయేరియా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో డయేరియా వ్యాధి నియంత్రణకు సమగ్ర కార్యచరణ ప్రణాళికతో చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, వైద్య ఆరోగ్యం, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, జిల్లా పరిషత్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, విద్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వెనకబడిన తరగతులు, గిరిజన సంక్షేమం వసతి గృహాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమం అమలు, జిల్లాలో డయేరియా వ్యాధిబారిన పడిన వారి వివరాలు, జిల్లాలో డయేరియా వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మంచినీటి పరీక్షలు, తాగునీరు పైపులైన్ల తనిఖీ, లీకేజీలు, మరమ్మత్తుల పనులు, మంచినీరు ట్యాంకుల క్లోరినేషన్ ప్రక్రియ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అంశాలపై జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని చోట్ల డయేరియా వ్యాధి నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లాలో డయేరియా కేసులు నమోదయ్యాయని, ఈ ప్రాంతాల్లో డయేరియా వ్యాధి ప్రబలడాని కారణమైన అంశాలను, సేకరించిన తాగునీరు ఇతర నమూనాల వివరాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్టాప్ డయేరియా కార్యక్రమం జిల్లాలో సక్రమంగా నిర్వహించేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా డయేరియా వ్యాధి ప్రబలకుండా కాచి చల్లార్చిన వేడి నీళ్లు తీసుకునేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. మరో దఫా అన్ని ప్రాంతాల్లో తాగునీరు పైపులైన్ల తనిఖీ చేసి లికేజీ, మరమత్తుల వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అంగర వెదురుమూడులో ఆర్అండ్‌బి రోడ్డు మార్జిన్ ఆక్రమణ

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం, అంగర, వెదురుమూడిలో ఆర్అండ్‌బి రహదారి మార్జిన్‌ను దర్జాగా ఆక్రమిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఆక్రమణలకు అడ్డు చెప్పేవారు లేరు. ఇక అంగర విషయానికి వస్తే ముందుగా పంచాయతీ స్థలాలు ఎక్కడ ఖాళీగా ఉన్నాయని రేక్కీ నిర్వహించి ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా పాగా వేసేస్తున్నారు. రహదారి పక్కన సాగు భూములు ఉన్నవారు మార్జిన్ ఆక్రమించి ఫెన్సింగ్, కలప వేస్తున్నారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో పెద్ద వాహనాలు ఎదురెదురుగా వస్తే తప్పుకునే అవకాశం లేక ప్రమాదాలకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి ఆర్అండ్‌బి రోడ్ల ఆక్రమణలను తొలగించి రోడ్లను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

నారా లోకేష్‌ను కలసిన యువనాయకుడు ఫణి

విశాలాంధ్ర - ఆలమూరు : ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను చింతలూరు టీడీపీ యువ నాయకుడు చింతలూరు ఫణీంద్రకుమార్ బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో కలిశారు. లోకేష్ తన పాదయాత్ర ద్వారా యువతను సంఘటితం చేశారని, మంగళగిరిలో భారీ మెజా రిటీ సాధించడంపై లోకేష్‌కు ఫణీంద్ర శుభా కాంక్షలు తెలియజేశారు.

జూలై 1న సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో జూలై 1వ తేదీన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీవిజెఎస్‌వి జ్యోతిర్మయి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాజానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూలై 1వ తేదీ ఉదయం 10.30 లకు ఎంపీపీ మండారపు సీతారత్నం వీర్రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సమావేశానికి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ప్రజా ప్రతినిధులు హాజరవుతారని సమావేశానికి అన్ని శాఖల మండలాది కారులు తప్పని సరిగా హాజరుకావాలని సూచించారు.

రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహి

విశాలాంధ్ర - అమలా పురం : ఛత్రపతి సాహు మహారాజ్, 150 వ జయంతి పురస్కరించుకొని, అమలాపురం నియోజకవర్గంలోని, ఉప్పల గుప్తం మండలం, వానపల్లి పాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా, అమలాపురం నియోజకవర్గం, బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్, పొలమూరి మోహన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు, రిజర్వేషన్లు కల్పించిన మొట్టమొదటి వారు, ఛత్రపతి సాహు మహారాజ్ అని, తెలియజేస్తూ ఆయన ఎంతో ఆదర్శవాదని, సమాజంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఉండాలని, రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరి మోహన్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, లక్ష్మి, మంగమ్మ, లక్ష్మీకాంతం, బుజ్జములు, నాగరత్నం, పాల్గొన్నారు.

కర్రా వీరభద్రంకు ఇంటర్నేషనల్ అస్ట్రో ఆక్సిలెన్సీ అవార్డు

విశాలాంధ్ర - అమలాపురం : న్యూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ వేదిక్ ఆస్ట్రాలజీ కాన్వొకేషన్‌లో జ్యోతిషం, మంత్రశాస్త్రం, వాస్తులో చేసిన కృషికి అమలాపురంలోని విశ్వే శ్వర అగ్రహారమునకు చెందిన కామాక్షి పీఠం ఆస్థాన సిద్ధాంతి, ప్రణవ ఆస్ట్రో రిసెర్చ్ సెంటర్ వ్యవస్థాపకులు డా కర్రా వీరభద్రం సిద్ధాంతికి ఇంటర్నేషనల్ అస్ట్రో ఎక్సలెన్స్ అవార్డుతో పాటు జ్యోతిష భీష్మ బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా కోనసీమ జిల్లాశాఖ సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి పుత్సా కృష్ణ కామేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వేదనభట్ల సాయి లక్ష్మి, శిస్ట్లా శ్రీహరి, విశ్రాంత హిందీ పండితులు చక్కా రామకృష్ణ సత్యానందం, విశ్రాంత సైనికోద్యోగి గంగాధరరావు, మహిళా వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి, శ్రీగిరి పద్మావతి, అన ప్పిండి రామకృష్ణ శర్మ, వెత్సా చరణ్ సాయి, యర్రమిల్లి సత్యనారాయణ మూర్తి వీరభద్రాన్ని అభినందించారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆశావర్కర్లు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో బుధవారం ఆయన ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆశ వర్కర్లు తమ సమస్యలను విన్నవించారు. గర్భిణీలను తీసుకువస్తున్న తమకు ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, కనీసం కూర్చునేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదన్నారు. గర్భిణీలు కానీ బాలింతలకు కానీ ఏ సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని, సీరియస్‌గా ఉన్నప్పుడు తీసుకువస్తే ఇప్పుడెందుకు తీసుకువచ్చారు మీరు ఫలానా రోజు రావాలి కదా అంటూ గదమాయించి పంపేస్తున్నారని ఆశ వర్కర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తమను గైనకాలజీ బ్లాక్‌లోకి అనుమతించాలని, అలాగే గర్భిణీలకు ట్రీట్ మెంట్ జరుగుతున్న సమయంలో తాము విశ్రాంతి తీసుకునేందుకు ఒక గది కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లా డుతూ ఆశ వర్కర్ల ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావు ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా గైనకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు. గర్భిణీలను క్షేమంగా ఆసుపత్రికి తీసుకువచ్చి తిరిగి వారి గమ్యాలకు చేర్చే బాధ్యత ఆశ వర్కర్లదేనని అన్నారు. ఆసుపత్రిలో బర్త్ రేట్ తగ్గిందని సూపరింటెం డెంట్ వారు చెబుతున్న నేపథ్యంలో ఆ రేటును పెంచాలని సూచించారు. ప్రతి 15 రోజులకు తాను ఆసుపత్రి లో సమావేశం నిర్వహిస్తానని, రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోంటామన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని అన్నారు.

సూపరింటెం డెంట్ లక్ష్మీ సూర్య ప్రభ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గర్భిణీల పట్ల తీసుకో వాల్సిన పలు జాగ్రత్తలను సూచిం చారు. ఆశ వర్కర్ల కోసం ఒక గదిని కేటాయిస్తామని తెలిపారు. అయితే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించి గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ఓ కె వెంకటేశ్వర రావు, ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు అధ్వానం

అవస్థలు పడుతున్న వాహనదారులు, రైతులు



విశాలాంధ్ర-దేవరపల్లి: మండలంలోని పల్లంట్ల టు కురుకురు రోడ్డు వర్షం వస్తే చందర బందరంగా తయారవుతుంది, ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉండటంతో నడిచి వెళ్లేవారు, వాహనం మీద వెళ్లేవారు, రైతులు అనేక అవస్థలు పడుతున్నారు సుమారు పది సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారిన ఈ రోడ్డుకు మోక్షం కలగడం లేదు ముఖ్యంగా కురుకూరు గ్రామానికి చెందిన ప్రజలు నిత్యం ఈరోడ్డు ద్వారానే మండల కేంద్రం దేవరపల్లికి అనేక పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సి ఉంటుంది. దేవరపల్లి నుండి నిడదవోలు వెళ్లటానికి ఈ మార్గం దగ్గర కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గం లోనే వెళ్లుతాయి. రోడ్డు కుంటలమయం కావడంతో చిన్నపాటి వర్షానికి కుంటలలో నీరు చేరి బురదమయంగా మారుతుంది. ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు అనేకసార్లు అధికారులను కోరినా పట్టించుకోలేదు. ఎప్పటికైనా కొత్త ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డుకు మోక్షం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు

గంజాయి, డ్రగ్స్ మాఫియాకు అడ్డా గామన్ వంతెన

హోం మంత్రి దృష్టి సారించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : హోమ్ మినిస్టర్ కొవ్వూరు నాలుగవంతెన గ్రామం ఇండియా వంతెనపై దృష్టి పెట్టండి. కొవ్వూరు రాజమండ్రిలను కలిపే గోదావరిపై ఉన్న నాలుగో వ రహదారి వంతెన గంజాయి డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారింది. ఇదివరకు అయితే గోదావరిపై ఉన్న రోడ్డు కింద రైల్వే బ్రిడ్జి మీద ప్రయాణం చేస్తూ యధేచ్ఛగా జరిగేది. అయితే ఈ వంతెన మీద లోడు ఎక్కువ కావడంతో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌వు నేతృత్వంలో గోదావరిపై నాలుగో వంతెనగా గ్రామ్ ఇండియా బ్రిడ్జి నిర్మితమైంది. దీంతో రోడ్ కం రైల్వే బ్రిడ్జి వంతెన మీద ఒత్తిడి తగ్గడంతో పాటు ట్రాఫిక్ కూడా సులభతరమైంది. అయితే రాజమండ్రి దగ్గరలోని రాజనగరం నుంచి ఈ వంతెన రహదారి ప్రారంభం కావడం కొవ్వూరు రాజమండ్రి సిటీలకు సంబంధం లేకుండా డైరెక్ట్‌గా కొవ్వూరు మండలం దొమ్మేరు వద్దకు చేరి అక్కడ నుంచి నల్లజర్ల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా లారీలు టిప్పర్లు, పార్సిల్‌వ్యాన్లు తిరుగుతున్నాయి. ఇదే అవకాశాన్ని గంజాయి అక్రమార్కులు తమకు అనుకూలంగా మలుచుకున్నాయి. రాజమండ్రి గాని ఇటు కొవ్వూరు గానీ సంబంధం లేకపోవడంతో యధేచ్ఛగా గంజాయి సరఫరా జరుగుతుంది. ఈ నేపథ్యల్లో హోంమంత్రి చెబుతున్నట్టు గంజాయితో ఉక్కు పాదం అంటున్నారు కదా.. గోదావరిపై ఉన్న నాల్గవంతన గామన్ ఇండియా వంతెన మీద పెడితే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

ప్రకటన



కీ.శే. కర్రి స్వామి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్. నెం. 1-27, బలుసుతిప్ప, బ్రహ్మసమేధ్యం గ్రామ కాపురస్తులు కర్రి స్వామి గారి కుమారుడు కర్రి మేరిబాబు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తండ్రి కర్రి స్వామి, తండ్రి నరసింహమూర్తి గారు బలుసుతిప్ప బ్రహ్మసమేధ్యం గ్రామంలో మా ఇంటి దగ్గర ది. 20-01-1998 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

కర్రి మేరిబాబు
డోర్.నెం. 1-27, బ్రహ్మసమేధ్యం,
కాట్రేనికోన మండలం, సెల్ : 9666027229

ప్రకటన



కీ.శే. విత్తనాల నారాయణమూర్తి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్. నెం. 4-39, తిమ్మాపురం, కాట్రేనికోన గ్రామ కాపురస్తులు (లేటు) విత్తనాల వీరంశెట్టి గారి భార్య కృష్ణవేణి వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా మావ గారైన విత్తనాల నారాయణమూర్తి, తండ్రి పట్టయ్య, తిమ్మాపురం, కాట్రేనికోన గ్రామంలో మా ఇంటి దగ్గర ది. 09-09-2019 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 10 రోజులలో తెలియజేయగలరు.

విత్తనాల కృష్ణవేణి, భర్త వీరంశెట్టి (లేటు)
డోర్.నెం. 4-39, కాట్రేనికోన గ్రామం
కాట్రేనికోన మండలం, సెల్ : 8125626354

ఆదిత్య యూనివర్సిటీకి ఎన్‌పిటిఇఎల్‌లో ఎఎ గ్రేడ్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూని వర్సిటీ గ్రంథాలయ విభాగం. మూక్స్ కోర్సులలో భాగంగా ఎన్‌పిటిఇఎల్ నిర్వహించిన 2024 జనవరి-జూన్ ఆన్ లైన్ పరీక్షలలో విద్యార్థులు చూపించిన ప్రతిభ ఆధారంగా ఆదిత్య యూనివర్సిటీ అఖిల భారత స్థాయిలో ఎఎ గ్రేడ్ , 6500 కాలేజీలలో 78వ స్థానం సాధించినట్టు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలియచేసారు. ఎన్‌పిటిఇఎల్ లోకల్ చాప్టర్ కోఆర్డినేటర్ కె అశోక్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో 36 మంది ఆదిత్య విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారాని తెలియచేసారు. టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆలమూరు : యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని ఆలమూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబి) స్టేషన్ ఎస్ఐ ఐడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన ఆధ్వ ర్యంలో జిల్లా ఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు, జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాష సూచనలతో మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన సిబ్బందితో కలసి విద్యార్థు లతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. అలాగే ఎస్ఈబీ పరిధి ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లో ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, వాడిన, నాటు సారా తయారు చేసిన తెలియజేయాలని ఎస్సై కోరారు. ఇందుకు భిన్నంగా ఎవరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బి అప్పాజీ ఎస్ఈబీ హెచ్సి జి రాజు, కానిస్టేబుల్స్ యస్‌యస్ రాజు, పి వెంకటేశ్వరరావు, వి నాగేశ్వరరావు, పివి కృష్ణారావు పాల్గొన్నారు.

డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కొత్తపేట : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని రావుల పాలెం సీఐ రామ్ కుమార్ సూచించారు. కొత్తపేట ఎస్ఐ ఎమ్ అశోక్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాల వద్దనుండి బస్టాండ్ సెంటర్ వరకు మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదా ర్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాస్, స్టేషన్ సిబ్బంది, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., నెం. 46/బి
రాజమహేంద్రవరం

JCUB

122 వ సాధారణ మహాజన సభ నోటీసు

ది జాంపేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., నెం 46/బి, జాంపేట, రాజమహేంద్రవరం వారి 122 వ సాధారణ మహాజన సమావేశమును ది. 14-07-2024 న అనగా ఆదివారం మధ్యాహ్నం గం॥ 3.00లకు యస్.కె.వి.టి. ఇంగ్లీష్ మీడియం స్కూల్, దానవాయిపేట, రాజమహేంద్రవరం నందు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ సమావేశమునకు గౌరవ సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది.

ఎజెండా అంశములు :-

1. బ్యాంకు యొక్క 2023-2024 సంవత్సరమునకు వార్షిక పరిపాలనా నివేదిక ఆమోదించుట గురించి.
2. బ్యాంకు యొక్క 2023-2024 సంవత్సరము ఆడిట్ రిపోర్టు, జమా ఖర్చులు, ఆస్తి అప్పుల పట్టిక మరియు లాభ నష్టముల ఖాతా ఆమోదించుట గురించి.
3. బ్యాంకు యొక్క 2025-2026 సంవత్సరమునకు ఆదాయ, వ్యయముల అంచనా బడ్జెట్ మరియు 2024-2025 సం॥నకు రివైజ్డ్ బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
4. బ్యాంకు యొక్క 2023-2024 సంవత్సరమునకు అంచనా బడ్జెట్‌కు మించి అయిన ఖర్చును ఆమోదించుట గురించి.
5. బ్యాంకు యొక్క 2023-2024 సంవత్సరమునకు బ్యాంకు ఆడిట్ రిపోర్టు ప్రకారం వచ్చిన నిఖర లాభమును బైలా 43 ప్రకారం పంపిణీ చేయుట గురించి.
6. బ్యాంకునకు 2024-2025 సంవత్సరమునకు అడ్మినిస్ట్రేటివ్ మరియు కంటింజెంట్ ఫండ్ ఏర్పాటు చేయు విషయము పరిశీలించి తీర్మానించుట గురించి.
7. ది.01-07-2023 తేదీ నుండి ది.30-06-2024 వరకు 'ఎ' తరగతి సభ్యులుగా చేర్చుకొనబడిన సభ్యుల జాబితా మరియు షేరుధనము వాపసు చేయబడిన 'ఎ' తరగతి సభ్యుల జాబితా రేటిపై చేయుట గురించి.
8. బ్యాంకు యొక్క పాలకవర్గము వారిచే ది.01-07-2023 తేదీ నుండి ది.30-06-2024 తేదీ వరకు మంజూరు కాబడిన అప్పుల జాబితా రేటిఫై చేయుట గురించి.
9. ది.30-06-2024 నాటి బ్యాంకు డిపాజిట్లు, లోన్స్ & అడ్వాన్సులు మరియు ప్రభుత్వ సెక్యూరిటీలు, ఇతర బ్యాంకులలో పెట్టిన పెట్టుబడులను సమీక్షించుట గురించి.
10. బ్యాంకు యొక్క నిరర్థక ఆస్థులు (యన్.పి.ఎ) విషయమై చర్చించుట గురించి మరియు ది.30-06-2024 వరకు వాయిదామీరిన బకాయిదారుల జాబితాను పరిశీలించుట గురించి.
11. బ్యాంకునకు 2024-2025 సంవత్సరమునకు కంకరెంట్ ఆడిటర్‌గా M/s. బి.వి.డి.యన్.యస్ & అసోసియేట్సు (చార్టర్డ్‌ఎక్కౌంటెంట్స్) వారి నియామకమును రేటిఫై చేయుట గురించి.
12. రిజర్వు బ్యాంకు వారి సర్క్యులర్ ది 27.04.2021లో నిర్దేశించిన విధముగ వరుసగ 3సం॥ల వ్యవధికి, అనగా 2024-25,2025-26 మరియు 2026-27 ఆర్థిక సం॥లకు బ్యాంకు యొక్క స్టాట్యూటరీ ఆడిటర్ నియామకమును చేయుట గురించి.
13. ఆర్.బి.ఐ వారి నుండి 5 క్రొత్త బ్రాంచీల లైసెన్సులు వచ్చినందున అవసరమైన అదనపు పోస్టుల మంజూరు చేయుట గురించి మరియు సవరించిన కేడర్ స్ట్రెంగ్త్ ప్రతిపాదనలు డి.ఆర్. గారి ద్వార ఆర్.సి.యస్. వారి అనుమతి కొరకు పంపుట గురించి.
14. అధ్యక్షుల వారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములపై చర్చించుట గురించి.

సంతకం
Sd......
యం.విజయ ప్రతాప్
ఇన్‌ఛార్జ్ సెక్రటరీ/ సి.ఇ.ఓ.

సంతకం
Sd......
బొమ్మన జయకుమార్
ఛైర్మన్

గమనిక :
1. మహాజన సభకు హాజరగు 'ఎ' తరగతి సభ్యులు తమ సభ్యత్వ గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకొనిరావలెను.
2. గౌరవ సభ్యుల చిరునామాలో మార్పులు ఉన్న యెడల బ్యాంకు సిబ్బందికి ఎప్పటికప్పుడు తెలుపవలెను.
3. గౌరవ సభ్యులు బ్యాంకు విషయములు తెలుసుకొనగోరిన యెడల మూడు రోజులు ముందుగా వ్రాత పూర్వకముగా ఇన్‌చార్జ్ సెక్రటరీ గారిని సంప్రదించవలెను.

రాజమహేంద్రవరం,
తేది : 25-06-2024.

ఆదిత్యలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజులు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ "డేటా హ్యాండ్లింగ్, ప్రీ-ప్రాసెసింగ్, ఎనాలిసిస్ , విజువలైజేషన్ యూజింగ్ పైథాన్" విజయవంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భముగా ఎన్ఐటి నాగాలాండ్ సిఎస్ఇ విగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న డా బి నాగరాజు, ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాలలో సిఎస్ఇ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న డా ఆర్‌వి ఎస్ లలిత డేటా సైన్స్, డేటా హ్యాండ్లింగ్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ తదితర అంశాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అకడెమిక్స్ డా పిఎస్‌వివిఎన్ రవి కుమార్, హెచ్ఓడి డా సీహెచ్‌వివిఎస్ ఎస్ మూర్తి, కన్వీనర్ డా ఎం అనిల్ కుమార్, కోఆర్డినేటర్ జి మౌనిక మరియు వివిధ విభాగాలకు చెందినా అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలినడకన మెక్కుతీర్చుకున్న నల్లమిల్లి అభిమానులు

విశాలాంధ్ర - పెదపూడి/అనపర్తి : ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి కాలినడకన వస్తామని కూటమినేతలు, అభిమానులు మొక్కుకోగా, ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించింది. దీంతో బుధవారం అనపర్తి కెనాల్ రోడ్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జెండా ఊపగా కాలి నడకన టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను, అభిమానులు అన్నవరం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మల్లిడి శ్రీనివాసరెడ్డి (వైజాగ్ శ్రీను), ఓగిరెడ్డి రాధ, ఇంకా కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై కళాజాత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ అధికారి లక్ష్మీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వలన అలిగే నష్టాలపై కళాజాత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి లక్ష్మీ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్టరిత్యా తగు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అతి చిన్న వయసులోనే గర్భం దాల్చడం, డెలివరీ సమయాలలో శిశు మరణాలు, మాతృ మరణాలు సంభవించడం జరుగుతుందని అన్నారు. కావున బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే అట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరలక్ష్మి, సూపర్వైజర్ సూర్య కుమారి, అంగన్వాడి వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఈఓ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని పేరవరం గ్రామంలో విద్యా ప్రవేశం, నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారిని వరలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి విద్యార్థులను బడికి రప్పించుట, బడి ఈడు కలిగిన పిల్లలందరినీ బడిలో చేరే విధంగా పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులను ఎంఈఓ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న వివిధ రకాల వస్తువులు వాటి వివరాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గంగాభవాని, పి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సుందర్ రావు, శ్రీను, సత్యవేణి పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్తిపాడు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం-అక్రమ రవాణా అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు కోర్టు ప్యానల్ అడ్వకేట్లు బుగత శివ, అవసరాల దేవి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల సరఫరా చట్టరీత్యా నేరమని, విద్యార్థులు ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. చట్ట ప్రకారం మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థి జీవితం చాలా ఉన్నతమైనదని, చట్టాల పట్ల అవగాహన కల్పించుకొని, సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగమవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్టు ప్యానెల్ అడ్వకేట్లు బుగత శివ, అవసరాల దేవి, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉషా మాధురి, స్థానిక వీఆర్వో అవసరాల కిషోర్, మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విగ్రహానికి ఎమ్మెల్యే దేవ నివాళి

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మాజీ ఎమ్మెల్యే మంగెన గంగయ్య 21వ వర్ధంతిని బుధవారం మలికిపురం సెంటర్‌లో జనసేన సమన్వయ కర్త గుండుబోగుల పెదకాపు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ పాల్గొని మంగెన గంగయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గంగయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ నాయకులు ఘన నివాళి అర్పించారు.

గంటా కృష్ణకు ఎమ్మెల్యే ముప్పిడి పరామర్శ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంటాకృష్ణను పరామర్శించేందుకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తాడిపూడి విచ్చేసారు. ఇటీవల గంటాకృష్ణ గొంతుకకు సర్జరీ చేయించుకున్నారు. ఈ సమాచారం తెలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు వచ్చారు. మండలంలోని పలు గ్రామాల జనసైనికులు హాజరై ఎమ్మెల్యే ముప్పిడిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రైతులందరూ కలిసి ధాన్యం డబ్బులు జమ కాలేదని గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ గారితో మాట్లాడి డబ్బులు త్వరగా వచ్చేలా ఏర్పాటు చేస్తానని తెలిపారు. తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరావు యువగలం టీమ్ కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి, తొండెపు భరత్ టీడీపీ నాయకులు చలపాటి ప్రకాష్ , జనసేన తాళ్లప్పుడి మండలం లోని వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే ముప్పిడి విజయం సాధించిన సందర్భంగా వేగేశ్వరపురం గ్రామ జనసేన అధ్యక్షులు దేవాన సత్యనారయణ మరియు గ్రామ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. సీనియర్ నాయకులు చీర్ల సూర్యచంద్ర రావు, దూసనపూడి రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దాట్ల

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు)దర్శించుకున్నారు. పల్లిపాలెం సెంటర్ నుంచి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుని భారీ ర్యాలీతో ఊరేగింపుగా తీసుకువెళ్లి వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు బుచ్చిబాబుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, పెనుమత్స జగ్గరాజు, దాట్ల పృథ్వీరాజ్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, గోదాసి పుండరీష్, దూడల స్వామినాయుడు, కనుమూరి, ములపర్తి బాలకృష్ణ, విల్ల వీరస్వామి నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

30న జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఊరుపేరు భైరవకోన

విశాలాంధ్ర - తూర్పు గోదావరి: జీ తెలుగు ఈ నెల 30వ తేదీన మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన ప్రదర్శన కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు. భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి , అక్కడ కనిపించే మనుషులు ఎవరు, గరుడ పురాణంలో కన పడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి, అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే అన్నారు. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైందన్నారు. విఐ ఆనంద్ దర్శకత్వంలో ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషిం చగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

పెర్రీ రేవు పాట వాయిదా

విశాలాంధ్ర - సీతానగరం : ప్రజా అభిప్రాయం మేరకు పురుషోత్తపట్నం పెర్రీ రేవు పాట వాయిదా వేస్తున్నట్లు అర్ ఓ శాస్త్రి అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పురుషోత్తపట్నం రేవు పాట వేలంపాటను అధికారులు సమక్షంలో మూడు టెండర్లు రాగ అందులో ఒకటి ఐదు సవంత్సారాల అనుభవం లేదు అని తిరస్కరించారు. దీనితో గ్రామ ప్రజలు టెండర్ వేయడానికి మరొక అవకాశం కల్పించాలని అలాగే మండలాలకు ఆదాయం కూడా పెరుగుతుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనితో కాసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడి రసాభాసగా మారింది. దీనిపై అర్ ఓ స్పందిస్తూ ప్రజా అభిప్రాయం, కమిటీ వారి నిర్ణయంతో పెర్రీ పాటను జూలై 9వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా అర్ ఓ మాట్లాడుతూ ప్రజా అభిప్రాయం మేరకు పెర్రీ పాటను వాయిదా వేయడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన విధి విధానాల మేరకు తప్పనిసరిగా పాట పడుకునే వారు పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. అలాగే ఇప్పుడు కొత్త వారు కూడా టెండర్లు వేసుకునే వెసులుబాటు ఉంది అని అన్నారు. మీకేమైనా సందేహాలుంటే సీతానగరం మండలం పరిషత్ కార్యాలయం అధికారులను అడిగి తెలుసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం, సీతానగరం ఎంపీపీలు సుంకర వెంకట రెడ్డి, గుర్రాల జ్యోత్స్న, ఎంపిడిఓలు కృష్ణ ప్రసాద్, శ్రీను, ఏ ఓ గోపాల్, సీనియర్ అస్సిటెంట్ శ్రీనివాస్, కార్యదర్శులు కొండల రావు, ముని దీప్తి, పాట దారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే పరిచయ సమావేశం

విశాలాంధ్ర - తాళ్లపూడి : జిల్లా పరిషత్ నుంచి మండలానికి జమ అయ్యే సినరేజి కూడా రాష్ట్ర ప్రభుత్వం జమచేసుకోవట మేమిటని, పంచాయతీలకు నిధులు లేకుండా చేయటం దారుణమని, తాళ్ళపూడి మండల పరిషత్ ఆర్థిక పరిస్థితి పంచాయతీల కంటే హీనంగా ఉందని దీన్ని ఓ కొలిక్కి తీసుకు రావటానికి పార్టీలకు అతీతంగా అధికారులు, పాలకులు నాయకులు కలిసిపని చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నాయకుల తోను, అధికారులతోను పరిచయ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపీడీఓ టి.వి.బి.రమణ పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు తో మండల సమస్యలపై చర్చించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ నేపథ్యంలోనే ఆయన మాట్లాడుతూ తన ఎన్నికల ప్రచారం లో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు గుర్తించానని తిరుగుడు మెట్ట గ్రామంలో రహదారులు చాలా పాడై పోయాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ రావూరుపాడు ఎంపీటీసీ హరిబాబు, తాళ్ళపూడి ఎంపీపీ పోసి రాజు, టీడీపీ మండల అధ్యక్షులు నామన పరమేశ్వర రావు ఎంపీడీఓ రమణ తదితరులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేస్వరరావుతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోపురి శ్రీనివాస్ కిరణ్ అన్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో మోపురి శ్రీనివాస్ కిరణ్ తన సొంత ఖర్చుతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ పెద్దలు, విద్యా కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు మాట్లాడారు. శిధిలావస్థకు చేరిన పాఠశాల పరిస్థితి గురించి గ్రామస్తులు మోపిరి శ్రీనివాస్ కిరణ్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల భవన నిర్మాణం ప్రభుత్వం ద్వారా పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని, అంతే కాకుండా అవసరమైతే తన సొంత నిధులతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయిడి వేణుగోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో సంజీవ్ హోమియోకేర్ వైద్యులు

విశాలాంధ్ర - మామిడి కుదురు : హోమియోకేర్ వైద్యులుగా సేవలు అందిస్తూనే సామాజిక సేవా కార్య క్రమాలు చేపడుతూ పలు పురు మన్నలు పొందుతు న్నారు. ఈదరాద గ్రామానికి చెందిన సంజీవ్ హోమియోకేర్ వైద్యులు డాక్టర్ చిక్కం సత్య సంజీవ్ వివరాల్లోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన దొడ్డావరపు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందడంతో అతని కుటుంబానికి అండగా నిలవాలని భావిం చిన డాక్టర్ సంజీవ్, అతని స్నేహితులు, బంధువులు సమకూర్చిన 40 వేలు రూపాయల నగదును మృతుడి కుమార్తెలకు అందజేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కిడ్నీ వ్యాధి గ్రస్తుడైన కొర్లపాటి శ్రీరామమూర్తి డయాలిసిస్ నిమిత్తం 10 వేల రూపాయలు నగదును ఈదరాడలో అందిం చారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని డాక్టర్ సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు, మాజీ ఎంపీటీసీ యేరుబండి లక్ష్మయ్య, యేరుబండి బాబి, సాధనాల సుబ్బారావు, లంకలపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ సమీక్ష

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ చంద్రన్న సమావేశ మందిరంలో మండలంలోని 65 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించా మని మండల విద్యాశాఖ అధికారి కేబికృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లా డుతూ ఈనెల 24 నుండి జూలై 25 వరకు పాఠశాలలలో విద్యార్థులు ప్రవేశం కోసం ఎన్రో ల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి అంగ న్వాడి వర్కర్లు, సచివాలయ సిబ్బంది, సిఆర్పిలు పాల్గొ ని పిల్లలు హాజరు శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు. ఎం ఈఓ 2 పి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రధానోపా ధ్యాయులు పాఠశాలల భద్ర పరిధిలో ఉన్న ఇంటిం టికి వెళ్లి తల్లిదండ్రులు కలిసి పిల్లల చేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన తెలిపారు.

నిజాయితీని చాటుకున్న మహర్షి స్కూలు విద్యార్థులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని బుధవారం రోజున ఉదయం ఆత్రేయపురం గ్రామం ధనరాజ్ మలుపు వద్ద పడి ఉన్న సెల్ ఫోన్ చూసి, మహర్షి స్కూల్ విద్యార్థులు సదరు సెల్ ఫోన్‌ను ఆత్రేయపురం పోలీసులకు నిజాయితీగా అప్పగించడం జరిగినది. సదరు సెల్ ఫోన్ తీసుకువచ్చిన విద్యార్థులను ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాసు అభినందించినారు. ఆ తర్వాత సెల్ ఫోన్ పోగొట్టుకున్న విద్యార్థికి ఫోన్‌ను ఇవ్వడం జరిగినది. ఈ విధంగా ప్రతి ఒక్కరూ నిజాయితీతో జీవించాలని ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాసు సూచించారు.

డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం రూరల్ సిఐ, ఆత్రేయపురం ఎస్సై, కొత్తపేట ఎస్సై కలిసి డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ కొత్తపేట పట్టణంలో నిర్వహించినారు. 26వ తేదీన రావులపాలెం రూరల్ సిఐ ఎమ్ రాంకుమార్, ఆత్రేయపురం ఎస్‌హెచ్ఓ ఎస్ శ్రీనివాసు, కొత్తపేట ఎస్‌హెచ్ఓ అశోక్ కలిసి డ్రగ్స్ మరియు మత్తు పానీయాలు పై ర్యాలీ నిర్వహించినారు. సదరు ర్యాలీలో యువత ఏ విధంగా డ్రగ్స్‌కు మత్తు పానీయాలకు ప్రభావితం అవుతున్నారు. వాటి వల్ల కలిగే నష్టాలు ఏ విధంగా ఉంటాయో మరియు యువత డ్రగ్స్ బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో సూచించారు. డ్రగ్స్ సేవించడం వలన మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల యువత భవిష్యత్తులో వివిధ సమస్యలకు ప్రలోభాలకు గురై తమ భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని సదరు మత్తు పానీయాలు సేవించడం వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని నష్టపోతున్నారని తెలియజేసినారు. యువత మత్తుకు బానిసలు కాకుండా డ్రగ్స్‌కు దూరంగా ఉంటే మంచి ఫలితాలు సాధిస్తారని మత్తు పానీయాలు సేవించడం వలన ఏకాగ్రత కోల్పోయి మత్తుకు బానిస అయ్యి జీవితం పాడు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఈ ర్యాలీలో ఆత్రేయపురం మరియు కొత్తపేట పోలీస్ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని నడిపల్లి నడిపల్లి కోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి పాలకొల్లు వారి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు సామాజికవేత్త చిర్రా గోపాల్ పాఠశాల ఉపాధ్యాయులు ఆచార్యమాస్టారు,సుశీల టీచర్ ఈనోట్ బుక్స్ పంపిణీకి ప్రోత్సహించినటువంటి పెదపోలు రాము మాస్టర్ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలతో పౌష్టికాహారం అందచేయాలి

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యార్థులలో విద్యా ప్రమాణాలతో పాటు ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారము మెనూ ప్రకారం అందించాలని డిఈఓ వాసుదేవ రావు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవ రావు, డివైఈవో తిరుమల దాసు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన ఏర్పాట్లు, పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి నూతన ప్రభుత్వంలో విద్యాపట్ల వచ్చే మార్పులతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో గుణాత్మకమైన విద్యను అందించి సత్ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకము, మెనూ నిర్వహణ, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల సామర్థ్యాలు, తదితర అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్య ప్రభకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి, వరుసకు తాతయ్యపై 38 వేల పై చిలుకు ఓట్లతో గెలుపొంది ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి సారిగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి వస్తున్న వరుపుల సత్య ప్రభకు ఏలేశ్వరం మండలంలో ఘన స్వాగతం లభించింది. ఆమెకు దారి పొడవునా గజమాలలు, హారతులతో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. ఈ విజయోత్సవ ర్యాలీ ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో తొలుత జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభలు అభయాంజనేయ స్వామి దర్శనం అనంతరం ర్యాలీ ప్రారంభమై ఏలేశ్వరం మండలంలోని కొత్త ఎర్రవరం, తిరుమాలి, లింగంపర్తి, భద్రవరం, పెద్దశంకర్లపూడి, చిన్నశంకర్లపూడి, లంపకలోవ, ఉత్తరకంచి, రాచపల్లి, ఒమ్మంగి గ్రామాల మీదుగా ప్రత్తిపాడు చేరుకుంది. స్వాగతం పలికిన వారిలో జనసేన నియోజకవర్గం వరుపుల తమ్మయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాత్సవాయి సూర్యనారాయణ రాజు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్‌లు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, అలమండ చలమయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు, ఎస్వివి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

రైతులకు నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - యానాం : యానాం వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమం కార్యాలయంలో (2023-24) సంవత్సరమునకు వరి పండించు పంట ప్రోత్సాహక నగదు అపరాలు పండించు జనరల్ & ఎస్సి కేటగిరి, పశుగ్రాసం పండించు రైతులకు మరియు కొబ్బరి పండించు రైతులకు మొత్తం 331 మంది రైతులకు 460 ఎకరాలకు రూ.24,14,232/- రైతులకు బ్యాంకు అకౌంట్ల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం ప్రాంతీయ పరిపాలనధికారి ఆర్ మునిస్వామి, వ్యవసాయశాఖ డిప్యుటీ డైరక్టరు డా జె శివశుభ్రమనియన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యంగా యానాం లింకింగ్ చానల్ రెండోవిడతా పనులు భీమ్ నగర్ సొసైటీ భూములు, ఫరంపేట సొసైటీ భూములు, దరియాలతిప్ప సొసైటీ భూములకు నీరు అందించే పథకము అంచానాలు సిద్ధం చేస్తున్నారని అది కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, దరియాలతిప్ప సొసైటీ భూముల వరద రక్షణ గట్టు రిపేరు నిమిత్తం భారతప్రభుత్వం ద్వారా నిపుణుల బృందం యానాం సందర్శించి వాటికి శాశ్వత పరిష్కారం చేసేలాగా చూస్తానని అన్నారు.

డ్రగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో రావులపాలెం పట్టణ సీఐ జేమ్స్ మరియు రాజేష్ ఎస్ఐ వారి సిబ్బంది , కాలేజీ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించి కాలేజీ వద్ద నుండి ర్యాలీగా కెవిఆర్ సెంటర్ వరకు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని, ర్యాలీ నిర్వహించారు.

సాయి హెల్త్ కేర్‌లో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక రాజమండ్రి రోడ్‌లోని సాయి హెల్త్ కేర్‌లో పలు వైద్య విభాగాలకు వర్తించేలా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతంలో సాయి హాస్పిటల్ బ్రాంచి ప్రారంభించి పలు వైద్య సేవలు అందిస్తున్న సాయి హాస్పిటల్ అధినేత విజయ్‌కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా మొట్టమొదటి ప్రారంభోత్సవం పేదలకు ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీలో గైనకాలజీ, చిన్నపిల్లల విభాగం, జనరల్ సర్జరీ, ఇఎన్టి వంటి ముఖ్యమైన విభాగాలకు ఆరోగ్యశ్రీ వర్తించడం ఈ ప్రాంత ప్రజలకు శుభపరిణామని అన్నారు. హాస్పిటల్ ఎండి విజయ్‌కుమార్ మాట్లాడుతూ పట్టుదల కార్య దీక్షతా గల వ్యక్తి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని మేము చదువుకునేటప్పటి నుంచి ఆయన చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలు చూస్తూనే పెరిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త బైరవ కృష్ణ, కొత్త కొండబాబు, ముండ్రుఎర్రబాబు, వేములకొండ జోగారావు, తులా రాము, కందుల బాబ్జి, కంటే సురేంద్ర, యర్రంశెట్టి బాబ్జి, ఉండవల్లి వర ప్రసాద్, బొండా రాజేష్, రాయి సాయి, సాంబ తుల చంద్రశేఖర్, ఉప్పలపాటి బులబ్బు, సేవా బుల్లి దొర, చాట్ర రాజు జగ్గారావు, వల్లెపు అన్నవరం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - రాజానగరం : తమ నివాసాలతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని రాజానగరం సచివాలయం కార్యదర్శి మేక ప్రసాద్ బాబు అన్నారు. తూతూమంత్రంగా పారిశుధ్య వారోత్సవాలు అనే విశాలాంధ్రలో బుదవారం వచ్చిన వార్తకు స్పందన లభించింది. మండల కేంద్రమైన రాజానగరం,సూర్యారావు పేట,శ్రీరాంనగర్ నందు జరుగుతున్న పారిశుధ్య పనులను రాజానగరం సచివాలయం కార్యదర్శి మేక ప్రసాద్ బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.దీనిలో భాగంగా శానిటేషన్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి పలు సూచనలు అందించారు.అంటురోగాలు వ్యాపించకుండా రోడ్లపై బ్లీచింగ్ పిచికారి చేయించారు, దోమల బెడద నివారణకు డ్రైయిన్లు పూడిక పనులు, ఏపుగా పెరిగిన తుప్పలను దగ్గర ఉండి సరికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డివైఈఓ అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని వంగలపూడి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం డివైఈవో నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అలాగే భోజనం నాణ్యతను పరిశీలించడానికి డివైఈవో సైతం విద్యార్థులతో కలిపి భోజనం చేశారు. ఈ సందర్భంగా డివైఈవో నారాయణ విలేకరులతో మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే ఈ పాఠశాలను నాడు నేడు పనులు పరిశీలించడం జరిగిందని అన్నారు. దీనిలో విద్యార్థులకు మరుగు దొడ్లు, నీటి వసతి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ పూర్తిస్థాయిలో నాడు నేడు పనులు పూర్తి కాలేదని త్వరలోనే నిధుల విడుదల కాగానే పనులను వేగవంతం చేస్తామని అన్నారు. నాడు నేడు పనులలో అవకతవకలకు పాల్పడితే సర్వ శిక్ష అభియాన్ నిర్వహించే అడిట్ లో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జూలై 25 వరకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను చేర్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ ఎమ్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సూపరింటెండెంట్అఫ్ పోలీస్ సతీష్‌కుమార్, ఐపిఎస్, ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధించడం పై ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం ఈ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలి ఉదయం 8 గం.లకు కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి భానుగుడి సెంటర్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ఎడిడిఐ ఎస్‌పి ఎస్ఈబి కె శ్రీలక్ష్మి, విద్యార్థులు అందరితోను మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐపిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని, సదరు మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వార్కి కౌన్సిలింగ్ ఇచ్చి సరియైన మార్గంలోనికి తీసుకురా వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిడిఐ ఎస్‌పి ఎస్ఈబి కె శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ ఇన్చార్జి, సైకాలజిస్ట్ డా సుందరరాజు, ఆదిత్య నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ డా సుగుణ, గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సి పాల్ ఎంవిజి వర్మ, ఆర్కే నర్సింగ్ కాలేజ్ ఇంచార్జ్ జాన్ లివింగ్ స్టన్, శ్యాం ఇన్స్టిట్యూట్ పిఇటి కాంతారావు (ఆర్ఇటి ఎస్ఎల్) మరియు ఆర్కే నర్సింగ్ కాలేజ్, ఆదిత్య నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, గవర్నమెంట్ ఐటిఐ శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి, విద్యార్థినిలు, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ సిబ్బంది, ఎస్ఐబి, డిఎఆర్ సిబ్బంది మరియు సివిల్ పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎమ్మెల్యే ఆనందరావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు పుట్టినరోజు వేడు కలు బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి. సత్యనారా య ణ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై

ఆనందరావుకు తెలుగు దేశం, జనసేన బీజేపీ నాయకులు పోటీలుపడి బర్త్డే కేకులు కట్ చేయించి శుభా కాంక్షలు తెలిపారు. తన విజయంలో కీలక భూమిక పోషించిన రమణబాబుకు ఎమ్మెల్యే ఆనందరావు కృతజ్ఞ తలు తెలిపారు. మండేలా బాబీ ఇంటివద్ద ఆనంద రావు కేక్ కట్ చేశారు. బాబీ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబీ ఏర్పాటు చేసిన 100 చీరలను మహిళలకు పంచిపెట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు మోకా వెంకట సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు అభిమానులతో రోడ్లు కిక్కిరిసిపోయి ట్రాఫిక్ స్తంభించింది కార్యక్రమం లో అల్లాడ స్వామి నాయుడు, గంధం పల్లంరాజు, దున్నాల దుర్గ, బొర్రా చిట్టిబాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు ఆనందరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.